క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు చర్యలు



పెనమలూరు: ప్రభుత్వ పాఠశాల్లో సంపూర్ణ వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని సమగ్ర శిక్ష ఏపీసీ జె.శ్రీనివాసరావు తెలిపారు. ఆయన శనివారం పెనమలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో వసతులను పరిశీలించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా బోధించటానికి చర్యలు తీసుకున్నామన్నారు. పాఠశాలల్లో ఐఎఫ్‌సీ ప్యానెల్ బోర్డులు (డిజిటల్ బోర్డులు) ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు పాఠాలు అర్థం చేసుకోవటానికి డిజిటల్ బోర్డులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పాఠశాలలో నిర్మాణంలో ఉన్న వంట గది, జగనన్న గోరు ముద్ద అమలును పరిశీలించారు. హెచ్‌ఎం వై.దుర్గాభవాని, ఎంఈఓ-2 ఎం.కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

అవ్వాతాతలకు 'కంటి వెలుగు'తో మేలు



ఉయ్యూరు: డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగుతో అవ్వాతాతల కంటి సమస్యలు పరిష్కారమవుతున్నాయని డీఎంహెచ్‌ఓ డాక్టర్ గీతాబాయి అన్నారు. మండలంలోని కాటూరు గ్రామ సచివాలయం పరిధిలోని వెల్‌నెస్ సెంటరులో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని శనివారం ఆమె పరిశీలించారు. కంటి పరీక్షలు, వైద్య సేవలపై అవ్వాతాతలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న కుష్ఠు వ్యాధి నివారణ సర్వేను పరిశీలించారు. వైద్య సేవలు, అమలు జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. డాక్టర్ గీతాబాయి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంలో 51 మంది అవ్వాతాతలను పరీక్షించి ఆరుగురికి ఆపరేషన్‌లకు సిఫారసు చేశారన్నారు. 20 మందికి కళ్లజోళ్లకు అర్హులుగా గుర్తించారన్నారు. డాక్టర్ దీప, సిబ్బంది రత్నబాబు, నాగార్జునబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం



పెనమలూరు: గ్రామాల్లో మౌలికవసతులు ప్రాధాన్యం ఇస్తామని, గతంలో ఎవరూ చేయని విధంగా నాలుగేళ్లలో అభివృద్ధి పనులు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసి చూపిందని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. రూ.30 లక్షలతో నిర్మించిన చోడవరం గ్రామంలోని కోనప్ప చెరువు డొంకరోడ్డును ఆయన శనివారం ప్రారంభించారు. గంగానమ్మ గుడి వద్ద రూ.3 లక్షలతో బోరు ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ.. ప్రభుత్వం అభివృద్ధి - సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పెనమలూరు నియోజకవర్గంలో రూ.కోట్లు వెచ్చించి అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. అభివృద్ధి జరగలేదని ఆరోపించే వారు గ్రామాల్లో వచ్చి కళ్ల తెరిచి చూస్తే కనబడుతుందని హితవుపలికారు. కార్యక్రమంలో సర్పంచి కాకర్ల వెంకటరత్నం, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, టిడ్కో డైరెక్టర్ పి.రాఘవరావు, పెనమలూరు సర్పంచి లింగాల భాస్కరరావు, గోసాల సర్పంచి సంగెపు శ్రీనివాసరావు, నేతలు మండూరు కోటేశ్వరరావు, బాలకోటేశ్వరరావు, కలతోటి ప్రసాద్, వల్లే నరసింహారావు, దివి నాగఫణీంద్ర, జి.సాంబశివరావు, లింగాల సాంబశివరావు, చోడవరపు నిర్మల పాల్గొన్నారు.

ఆయిల్ ట్యాంకర్ ఢీ.. ఒకరి దుర్మరణం

రామవరప్పాడు: ఆయిల్ ట్యాంకర్ ఢీ కొట్టడంతో ద్విచక్రవాహనంపై వెనుక కూర్చున్న ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన విజయవాడ రూరల్ మండలం నిడమానూరు జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యాధరపురం గురునాథం స్టోర్ సమీపంలో బొర్రా వెంకట రమణారెడ్డి (53) నివాసం ఉంటున్నాడు. కాళేశ్వరమార్కెట్‌లోని డిస్పోజల్ షాపులో గుమాస్తాగా పని చేస్తున్నాడు. రమణా రెడ్డికి వరుసకు సోదరుడైన శేషురెడ్డి అతని కుమారుడు గౌతమ్‌రెడ్డికి అనారోగ్యం కారణంగా హాస్పిటల్‌లో చూపించేందుకు ముగ్గురు కలిసి ద్విచక్రవాహనంపై గన్నవరం వైపు ప్రయాణమయ్యారు. శేషురెడ్డి ద్విచక్రవాహనం నడుపుతుండగా మధ్యలో గౌతం రెడ్డి, వెనుక రమణారెడ్డి కూర్చున్నారు. నిడమానూరు వద్దకు వచ్చే సరికి వెనుకగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్ వీరిని ఒక పక్కగా తగిలి క్రాస్ చేసుకుంటూ వెళ్లింది. ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న రమణారెడ్డి అదుపు తప్పి ట్యాంకర్ వెనుక చక్రాల కింద పడటంతో శరీరం ఛిద్రమై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మరో వైపు పడ్డ శేషురెడ్డి, గౌతం రెడ్డికి స్వల్పగాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజలకు చేరువగా ప్రభుత్వ పాలన

- పేదల సంక్షేమమే జగనన్న సురక్ష లక్ష్యం
- పెనమలూరు, గన్నవరం ఎమ్మెల్యేలు కొలుసు పార్థసారథి, వల్లభనేని వంశీ

పెనమలూరు: ప్రజలకు పాలనను చేరువ చేసి, పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. తాడిగడప మునిసిపాలిటీ పరిధిలోని కానూరు మురళీనగర్ సచివాలయం-5, చోడవరం గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా గ్రామ సచివాలయాల వ్యవస్థను తీసుకొచ్చి, ప్రజల గడప వద్దకే పరిపాలన అందిస్తున్న ఏకైక నాయకుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. పేదలకు మంచి చేయాలని జగనన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ఓర్వలేని పచ్చ నేతలు, పచ్చ మీడియా విషం కక్కుతున్నాయ దుయ్యబట్టారు. రాష్ట్రంలో పేదలు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధంలో ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులకు ఉచితంగా సరిఫికెట్లు అందచేశారు. తాడిగడప మునిసిపల్ కమిషనర్ ఎన్.ప్రకాశరావు, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, టిడ్కో డైరెక్టర్ పి.రాఘవరావు, తహసీల్దార్ వెంకటశివయ్య, వైఎస్సార్ సీపీ నేతలు అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి, వేమూరి బాలకృష్ణ, తాళ్ల నరేంద్ర, గుమ్మడి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో....

చోడవరం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా, అధికారులే నేరుగా ఇంటికి వచ్చి సర్టిఫికెట్లు ఉచితంగా అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. సర్పంచి కాకర్ల వెంకటరత్నం, జెడ్పీ సీఈఓ జ్యోతిబసు, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, డీఎల్‌డీఓ నాంచారావు, ఎంపీడీఓ సునీతాశర్మ, ఏఓ లోయ శివశంకర్, ఈఓ పీఆర్డీ శ్రీనివాసరావు, సచివాలయ ఇన్‌చార్జి వల్లే నరసింహారావు, ఎం.కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజల సమస్యలు పరిష్కారం

పెనమలూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించు కోవాలని తాడిగడప మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె.అభినేష్ సూచించారు. పోరంకి సచివాలయం-1లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురికి సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. డీటీ కె.అనీల్ కుమార్, మేనేజర్ ఎస్.విజయలక్ష్మి, ఆర్‌ఐ గణేష్, వైఎస్సార్ సీపీ నేతలు మంచినేని పరమేష్, అద్దేపల్లి



కానూరులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి



గన్నవరం ఎమ్మెల్యే వంశీ సమక్షంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న సర్పంచ్

చందు, చుండూరు శేఖర్‌బాబు, ఆకునూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

400 సర్టిఫికెట్ల పంపిణీ

రామవరప్పాడు: ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చి అర్హులందరికీ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి అన్నారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో జగనన్న సురక్ష క్యాంపుల్లో భాగంగా శనివారం సచివాలయం-1 పరిధిలో లబ్ధిదారులకు కావాల్సిన వివిధ రకాల సర్టిఫికెట్లు 400 అందజేశారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమారి మాట్లాడుతూ.. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మండల స్పెషల్ అధికారి శైలజ మాట్లాడుతూ.. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీయాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు సువర్ణరాజు, గన్నవరం ఏఎంసీ చైర్మన్ రామిశెట్టి అంజనీకుమారి, ఎంఈఓ వెంకటరత్నం, సచివాలయాల మండల కన్వీనర్ సాదం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు దూరు రత్నం, పైలా లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

బుద్ధవరం(గన్నవరం): అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ పేర్కొన్నారు. మండలంలోని బుద్ధవరం-1, అజ్జంపూడి గ్రామసచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష క్యాంప్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులకు 181 ఆదాయ, 207 మందికి కుల ధ్రువీకరణ ప్రతాలు, మరో 12 మందికి ఇతర సర్టిఫికెట్లు, 53 మందికి ఆధార్ సేవలకు సంబంధించిన పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇంకా అర్హత ఉన్నవారికి మేలు చేయాలన్న లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని, సర్పంచ్‌లు బడుగు బాలమ్మ, కంచర్ల చిన్నా, ఉప సర్పంచ్ వేల్పూరి బసవరావు, ఎంపీటీసీ సభ్యులు తాడిశెట్టి రమాదేవి, మండల ప్రత్యేకాధికారి పి.వి.వి.దుర్గాప్రసాద్, ఎంపీడీఓ సత్యకుమార్, ఈఓలు సత్యబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఉంగుటూరు: ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. కొయ్యగూరపాడు, గారపాడు, గ్రామాలల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆముదాలపల్లిలో జరిగిన సభలో ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకం అందించే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామ సభలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం పలువురికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, కౌలు రైతు కార్డులు అందజేశారు. ఎంపీపీ వి.సరోజిని, ఎంపీడీఓ శేషగిరిరావు, ఆయా గ్రామాల సర్పంచులు కె.మాధవి, డి.వెంకటరమణమ్మ, కె.సుకన్య, ఎంపీటీసీ సభ్యుడు డి.వెంకటబాపినీడు, కార్యదర్శి సత్యసాయిబాబు, సచివాలయ కన్వీనర్ సాయి, గృహసారథి నాంచారయ్య పాల్గొన్నారు.

జగనన్న సురక్ష రాష్ట్ర ప్రజలకు వరం

కంకిపాడు: జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు గొప్ప వరమని జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు అన్నారు. మండలంలోని దావులూరుసచివాలయంలో జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపు శనివారం నిర్వహించారు. ఇంటింటి సర్వేలో గుర్తించిన పలు సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలన్నదే సీఎం జగన్ ఆకాంక్ష అన్నారు. తహసీల్దార్ ప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఉదయ్‌భాస్కర్, సర్పంచ్‌లు కె.లక్ష్మి, బొమ్మారెడ్డి శివనాగిరెడ్డి, డెప్యూటీ తహసీల్దార్ నాగరాజు, ఈఓ శేఖర్ పాల్గొన్నారు.



దావులూరులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, అధికారులు



ఆముదాలపల్లిలో సర్టిఫికెట్లు అందజేస్తున్న సర్పంచులు, చిత్రంలో ఎమ్మెల్యే వంశీ



చోడవరంలో సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి, సర్పంచి వెంకటరత్నం



ప్రసాదంపాడులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ ప్రసన్నకుమారి తదితరులు

హైస్కూల్ ప్లస్‌కు విశేష ఆదరణ



ఇంటర్మీడియెట్‌లో చేరిన విద్యార్థినులు

గన్నవరం: విశాలమైన తరగతి గదులు.. అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన.. అందుబాటులో పాఠ్యపుస్తకాలు.. ఇతర మౌలిక సదుపాయలతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలికల హైస్కూల్ ప్లస్‌కు విద్యార్థినుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. మండల స్థాయిలో ఇంటర్మీడియెట్ విద్యను అందుబాటులో తీసుకొచ్చేందుకు వందేళ్ల చరిత్ర కలిగిన ఈ పాఠశాలలో హైస్కూల్ ప్లస్‌ను ప్రారంభించారు. ఇప్పటికే బైపీసీ, ఎంపీసీ కోర్సుల్లో 44 మంది విద్యార్థినులు చేరారు. ఇంకా అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉంది. హైస్కూల్ ప్లస్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ఏడుగురు బోధన సిబ్బందిని ఈ పాఠశాలకు కేటాయించింది. ఇప్పటికే విద్యార్థులందరికీ ప్రభుత్వం జారీచేసిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి, తరగతులను ప్రారంభించారు. విద్యార్థినులకు ఎంసెట్, నీట్ వంటి ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన మెటీరియల్‌ను దాతల సహకారంతో అందజేస్తామని హెచ్‌ఎం ఎన్.రవీంద్రభవాని తెలిపారు. ప్రస్తుతం బైపీసీలో 26 మంది, ఎంపీసీలో 18 మంది విద్యార్థినులు చేరినట్లు పేర్కొన్నారు. వారికి తెలుగు, ఇంగ్లిష్, గణితం, బోటనీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ బోధన సిబ్బంది ఉన్నారని వివరించారు. హైస్కూల్ ప్లస్‌లో చేరేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థినులు తమ పాఠశాలలో సంప్రదించొచ్చని హెచ్‌ఎం సూచించారు.

మేలైన సాగు పద్ధతులతో అధిక దిగుబడులు

ఉయ్యూరు: మేలైన సాగు పద్ధతులు అవలంబించడంతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించొచ్చని గన్నవరం ఏడీఏ సునీల్ సూచించారు. మండలంలోని బొల్లపాడు గ్రామంలో మేలైన సాగు పద్ధతులపై శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఏడీఏ సునీల్ మాట్లాడుతూ.. పొలం బడి, సస్య రక్షణ చర్యలు, సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. డీఆర్సీ ఏడీఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రతి రైతు గ్యాప్ పొలంబడిలో పాల్గొనాలని కోరారు. సర్పంచ్ తుమ్మూరు సురేష్ రెడ్డి, ఏఓలు పద్మజ, నిస్సిగ్రేస్, రైతులు తుమ్మూరు సంజీవరెడ్డి, చాగంటి శివారెడ్డి, బొమ్మారెడ్డి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

టిడ్కో గృహాల పంపిణీకి చర్యలు

ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

ఉయ్యూరు: టిడ్కో గృహాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి తెలిపారు. ఉయ్యూరు పట్టణంలోని 12వ వార్డులోని కాలువ కట్ట ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం జరిగింది. ఎమ్మెల్యే పార్థసారథి ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ధిని వివరించి సంక్షేమ బ్రోచర్లను అందించారు. పలువురు మహిళలు టిడ్కో గృహాల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అభయహస్తం పథకం కింద ఇచ్చిన డబ్బులు తిరిగి చెల్లించలేదని ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ.. అన్ని హంగులతో టిడ్కో గృహాలను అందజేయాలనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం ఉందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే గృహాల పంపిణీలో జాప్యం తలెత్తిందని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి సమస్య తీసుకెళ్లి గృహాలు పంపిణీ చేసేలా కృషి చేస్తామన్నారు. అభయహస్తం సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని మెప్మాఅధికారులకు సూచించారు.



గడప గడపకు మన ప్రభుత్వంలో సంక్షేమ బ్రోచర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

కాలువ కట్టల అభివృద్ధికి కృషి చేసిన ఘనత తనదేనన్నారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో ప్రజలు అంతా సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, వైస్ చైర్మన్‌లు సోలే సురేష్‌బాబు, అర్షతున్నీసా బేగం, ప్రభుత్వాస్పత్రి చైర్మన్ జంపాన కొండలరావు, 12వ వార్డు పార్టీ ఇన్‌చార్జి అడపాక రాంబాబు, కోఆప్షన్ సభ్యురాలు అడపాక ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



గన్నవరం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు



వైద్యులు కైలాష్, పూర్ణిమను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఉయ్యూరు: వైద్యులే ప్రాణదాతలు అని లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ నూకల వెంకట సాంబశివరావు అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఉయ్యూరు, వాకర్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్స్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైద్యులు కైలాష్‌కుమార్, జంపాన పూర్ణిమ, వెంకట్, సమత, జాన్‌డేవిడ్, శ్రీకాంత్, సింధు, కమల్‌రాజేష్, తిరుమలరావు, జయప్రద, మధుసూదన్‌రావుతో పాటు పలువురు వైద్యులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యుల సేవలను వక్తలు కొనియాడారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎండీ ఇస్మాయిల్, జోనల్ చైర్‌పర్సన్ సత్యకిషోర్ పాల్గొన్నారు. రోటరీ క్లబ్, ఎస్‌ఎస్‌ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఏజీఅండ్‌ఎస్‌జీ కళాశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యులు అనన్య, సరిత, రవికుమార్‌ను సత్కరించారు. ప్రిన్సిపాల్ వి.శ్రీను, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, కళాశాల డైరెక్టర్ జీజేపీ వినయ్‌కుమార్, క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో..

గన్నవరం: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని గన్నవరం ప్రాంతంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలోని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సారమ్మ, ఇతర వైద్యులకు ప్రజ్ఞ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పగుచ్ఛాల అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ శైలజారాజేశ్వరి, పీఈటీ రాజు పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మన్నే సుందరరావు వైద్యులను సత్కరించారు. వాకర్స్ అధ్యక్షుడు ఎం.బాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ బాలుర హాస్టల్‌లో పలువురు దంత వైద్యులను సన్మానించారు.

కంకిపాడు మండలంలో..

కంకిపాడు: మండలంలోని పలు గ్రామాల్లో డాక్టర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ కంకిపాడు ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ సంజయ్, డాక్టర్ నీలిమ, డాక్టర్ పానకాలరావు, డాక్టర్ భవాని, డాక్టర్ రమ్య, డాక్టర్ గాజుల శ్రీమన్నారాయణను ఆయా ఆసుపత్రులకు వెళ్లి సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.మల్లేశ్వరరావు, పి.వి.సోమ శంకర్ రావు, ప్రతినిధులు బి. నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనతో ప్రజారోగ్యం



కంకిపాడు: దోమల నిర్మూలనతో ప్రజారోగ్యం సాధ్యమని ఉప్పలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుందర్‌కుమార్ అన్నారు. డెంగీ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా కోలవెన్ను ఉపకేంద్రం పరిధిలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత ఇంటింటి సర్వే తీరును పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. డాక్టర్ సుందర్‌కుమార్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని, దోమల ఉత్పత్తి జరగకుండా చూడాలని సూచించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరావు, హెల్త్ సూపర్ వైజర్లు రామారావు, శారమ్మ, హెల్త్ అసిస్టెంట్ గోపాలకృష్ణ, శ్రీధర్ కుమార్, సీహెచ్‌ఓ సరళ, ఏఎన్‌ఎం పద్మావతి పాల్గొన్నారు.

దోమల నిర్మూలనతో వ్యాధులు దూరం

ఉయ్యూరు: దోమల నిర్మూలనతో వ్యాధులు దూరమవుతాయని మునిసిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని) అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. చైర్మన్ నాని మాట్లాడుతూ ప్రజలు తమ నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలుతీసుకుంటే డెంగీ లాంటి ప్రమాదకర వ్యాధులు దరి చేరవన్నారు. డాక్టర్ తేజస్విని, సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని చిన ఓగిరాల, కాటూరు పీహెచ్‌సీల పరిధిలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

చేతికి అందిన పింఛన్ కానుక

పెనమలూరు: మండల పరిధిలో శనివారం వేకువజాము నుంచే లబ్ధిదారులకు వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ చేశారు. మొత్తం 17,833 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.4,96,56,250 విడుదల చేసింది. ఆయా సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఉదయాన్నే పింఛన్ సొమ్ము అందచేశారు. మొదటి రోజు 75 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేశారు.

ఉయ్యూరు పట్టణంలో..

ఉయ్యూరు: వేకువజామునే ఇంటికే పింఛను అందజేతతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని మునిసిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని) అన్నారు. ఉయ్యూరు పట్టణంలోని 20 వార్డుల్లో పింఛన్ల పంపిణీ శనివారం చేపట్టారు. వేకువజాము నుంచే వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛను సొమ్ము అందజేశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి మున్సిపల్ చైర్మన్ వల్లభనేని నాని పింఛన్ల పంపిణీని పరిశీలించారు. 11వ వార్డులో లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. మండలంలోని 11 గ్రామాల్లో పింఛన్ల పంపిణీ



ఉయ్యూరు పట్టణంలో వలంటీర్లతో కలిసి పింఛన్ అందజేస్తున్న వల్లభనేని నాని

ప్రక్రియను ఎంపీడీఓ విమాదేవి పర్యవేక్షించారు.

87 శాతం పెన్షన్ల పంపిణీ

విజయవాడ రూరల్: విజయవాడ రూరల్ మండల పరిధిలో శనివారం 84 శాతం మందికి వైఎస్సార్ పింఛన్ కానుక అందజేశామని ఎంపీడీఓ బి.ఎల్.వి. శేషగిరిరావు తెలిపారు. మొత్తం 16,458 మంది లబ్ధిదారులు ఉన్నారని పేర్కొన్నారు. తొలిరోజు 14,357 మందికి రూ.3,99,66,750 పంపిణీ చేశామని వివరించారు.

జంక్షన్ రహదారుల అభివృద్ధికి చర్యలు

హనుమాన్‌జంక్షన్ రూరల్: హనుమాన్‌జంక్షన్‌లోని నాలుగురోడ్ల అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్, డ్రెయిన్ల నిర్మాణం కోసం పూర్తిస్థాయిలో అంచనాలను రూపొందించాలని అధికారులకు ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు సూచించారు. హనుమాన్‌జంక్షన్ ప్రధాన రహదారుల అభివృద్ధి పనులకు రూ.8.60 కోట్లు మంజూరు కావటంతో ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి ఆయన శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. జంక్షన్ మెయిన్ సెంటర్, గుడివాడ రోడ్డు, విజయవాడ రోడ్డు, నూజివీడు రోడ్డు, ఏలూరు రోడ్డులో పూర్తిస్థాయిలో విద్యుత్ వెలుగులు ఉండేలా సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రధాన రహదారుల్లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయిన్లను మెరుగుపర్చేందుకు ప్రణాళిక రూపొందించాలని, రహదారిపై ఆక్రమణలను తొలగించి విస్తరించాలని పేర్కొన్నారు. త్వరిత గతిన పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లు, భవనాల శాఖ సీనియర్ ఇంజనీర్ జాన్ మోషే, డీఈ బాబురావు పాల్గొన్నారు.



ఆర్ అండ్ బీ అధికారులతో మాట్లాడుతున్న ఏపీ ఆర్డీసీ చైర్మన్ సుబ్బరాజు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



హనుమాన్‌జంక్షన్ రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా నూటికి నూరు శాతం లబ్ధి చేకూర్చాలనే చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. బాపులపాడు మండలం ఎ.సీతారామపురంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. వలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల నుంచి స్వీకరించిన విజ్ఞప్తులను ఆయన పరిశీలించారు. జగనన్న సురక్ష ద్వారా ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న 11 రకాల సర్టిఫికెట్లు, రైస్ కార్డు సేవలను సంబంధించి జారీ చేసిన టోకెన్లపై సమస్యను సత్వరమే అధికారులు పరిష్కరించారు. మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్, తహసీల్దార్ సీహెచ్ నరసింహారావు, ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, సర్పంచ్‌లు కాకాని సంజయ్‌కుమార్, గణేష్, వైఎస్సార్ సీపీ నాయకులు మక్కా స్టాలిన్ పాల్గొన్నారు.